batukammanews.com TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

12 సెప్టెంబర్ 2026
శనివారం

## అంగన్వాడీ టీచర్‌తో అసభ్య ప్రవర్తనపై ఎంపీ అర్వింద్ ఆగ్రహం

### బాధితురాలికి ఫోన్‌లో పరామర్శించిన ఎంపీ

జగిత్యాల పట్టణంలో అంగన్వాడీ టీచర్‌తో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ అసభ్యంగా ప్రవర్తించారంటూ వచ్చిన ఆరోపణలపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రంగా స్పందించారు. -జగిత్యాల, బతుకమ్మ

2 లో



### స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఉత్తర్వులు


# తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ పాఠశాలలు



### ఫీజు వివరాలను నోటీసు బోర్డుపై ప్రదర్శించని పాఠశాలలు 12938

### రాష్ట్రంలో కేవలం ఫీజుల ప్రదర్శన 739 పాఠశాలలు

హైదరబాద్, బతుకమ్మ:తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్, అన్ ఎయిడేడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల నుంచి వసూల్ చేసే ఫీజులను నోటిస్ బోర్డులలో ప్రదర్శించాలన్న ప్రభుత్వ ఉత్తర్వులు చెత్త బుట్ట పాలయ్యాయి. ఫీజుల దోపిడిని అరికట్టాలని సామాన్యులకు ఫీజులు అందుకునేలా ఉండాలన్న సదుద్దేశంతో సర్కార్ ఇచ్చిన అదేశాలను ప్రైవేట్ స్కూల్స్ పట్టించుకున్నట్టు కనిపించడం లేదు.




Fee Structure Entry Status as on 10.09.2026

| S.No. | District Name | Total No. of Schools | No. of Schools Submitted | No. of Schools Pending |
|---|---|---|---|---|
| 1 | 3601-ADILABAD | 190 | 22 | 168 |
| 2 | 3602-KUMURAMBHEEM ASIFABA | 120 | 2 | 118 |
| 3 | 3603-MANCHERIAL | 237 | 104 | 133 |
| 4 | 3604-NIRMAL | 260 | 26 | 234 |
| 5 | 3605-NIZAMABAD | 588 | 83 | 505 |
| 6 | 3606-JAGTIAL | 323 | 8 | 315 |
| 7 | 3607-PEDDAPALLI | 181 | 51 | 130 |
| 8 | 3608-JAYASHANKAR BHUPALPALL | 74 | 16 | 58 |
| 9 | 3609-BHADRADRI KOTHAGUDEM | 223 | 113 | 110 |
| 10 | 3610-MAHABUBABAD | 128 | 25 | 103 |
| 11 | 3611-WARANGAL | 279 | 6 | 273 |
| 12 | 3612-HANUMAKONDA | 417 | 13 | 404 |
| 13 | 3613-KARIMNAGAR | 355 | 12 | 343 |
| 14 | 3614-RAJANNA SIRCILLA | 133 | 0 | 133 |
| 15 | 3615-KAMAREDDY | 218 | 5 | 213 |
| 16 | 3616-SANGAREDDY | 635 | 2 | 633 |
| 17 | 3617-MEDAK | 126 | 24 | 102 |
| 18 | 3618-SIDDIPET | 250 | 2 | 248 |
| 19 | 3619-JANGAON | 95 | 7 | 88 |
| 20 | 3620-YADADRI BHUVANAGIRI | 187 | 2 | 185 |
| 21 | 3621-MEDCHAL_MALKAJGIRI | 1968 | 26 | 1942 |
| 22 | 3622-HYDERABAD | 2275 | 111 | 2164 |
| 23 | 3623-RANGAREDDY | 2046 | 12 | 2034 |
| 24 | 3624-VIKARABAD | 226 | 5 | 221 |
| 25 | 3625-MAHABUBNAGAR | 321 | 6 | 315 |
| 26 | 3626-JOGULAMBA GADWAL | 164 | 9 | 155 |
| 27 | 3627-WANAPARTHY | 184 | 1 | 183 |
| 28 | 3628-NAGARKURNOOL | 197 | 2 | 195 |
| 29 | 3629-NALGONDA | 446 | 26 | 420 |
| 30 | 3630-SURYAPET | 293 | 3 | 290 |
| 31 | 3631-KHAMMAM | 347 | 5 | 342 |
| 32 | 3632-MULUGU | 41 | 8 | 33 |
| 33 | 3633-NARAYANPET | 150 | 2 | 148 |
| Total | | 13677 | 739 | 12938 |

2 లో

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ - అన్ ఎయిడేడ్ పాఠశాలలు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి వసూలు చేస్తున్న తరగతుల వారిగా ఫీజు వివరాలను నోటీస్ బోర్డులతోపాటు వెబ్సైట్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఉత్తర్వులు అర్ సి నెంబర్.846/పిఎస్-1/2025 ప్రకారం 7.8.2026 తెలంగాణ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ రూల్ 1993 ప్రకారం ప్రవేట్ యాజమాన్యాలు తమ ఫీజు నిర్మాణాన్ని అధికారిక వెబ్సైట్ school edn, telangana gov.in అప్లోడ్ చేయాలని నిబంధనలు విధించింది తెలంగాణ ప్రభుత్వం తమీళనాడు అమలు అవుతున్న ప్రైవేట్ ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేయాలని అదేశించిన అశీంచినంత స్పంధన లేదు. గతంలో రాష్ట్రంలో ఎడ్యుకేషన్ కమీషన్ క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యా ప్రమాణాల ప్రకారం ఎల్ కేజి నుంచి పదవ తరగతి వరకు వసూలు చేస్తున్న ఫీజుల వ్యత్యాసంను పరిశీలించి పీజులను ఖరారు చేసింది.అయితే విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడిచిన. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి నెల రోజులు గడిచిన నేటికీ 12938 పాఠశాలలు నిబంధనలు పాటించడం లేదు. రాష్ట్రంలోని 13,677 గుర్తింపు పోందిన ప్రైవేట్ అన్ ఎయిడేడ్ పాఠశాలలు ఉండగా 739 స్కూల్స్ నోటీసు బోర్డులో ఫీజులను ప్రదర్శించాయి. జిల్లా విద్యాశాఖాధి కారులు అలసత్వ వైఖరితో 33 జిల్లాల్లో వందలకొద్ది స్కూళ్ళు ఇప్పటికి నిబంధనలు ప్రకారం ఫీజు లను బోర్డులపై ప్రదర్శించడం లేదు.




### తెలంగాణ పక్షాన జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి

రాష్ట్రంలో ప్రైవేట్ స్కూళ్ళలో బోర్డులపై ఫీజులను ప్రదర్శించకపోవడంపై విద్యాశాఖాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. ఫీజు వివరాలను నోటీసు బోర్డులపై, వెబ్ సైట్లో ప్రదర్శించని పాఠశాలలను జీవో ఎంఎస్.1, రూల్ 11 ప్రకారం షోకాజ్ నోటీసులు జారీ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





## హైడ్రా వెబ్‌సైట్‌ను ప్రారంభించిన కమిషనర్

- అందుబాటులోకి హైడ్రా అధికారిక పోర్టల్
- ఒకే వేదికపై పౌర సేవల సమాచారం

2 లో

హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) అందిస్తున్న సేవల వివరాలతో పాటు.. కార్యకలాపాలను వెబ్‌సైట్ ద్వారా తెలుసుకునే వెసులుబాటు హైడ్రా కల్పించింది. https://hydraa.telangana.gov.in/ పేరిట రూపొందించిన పోర్టల్‌ను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం ప్రారంభించారు. హైడ్రాకు సంబంధించిన వివిధ సేవలు, సమాచారం, అత్యవసర సహాయం, వాతావరణ వివరాలు, భూములు, చెరువులు, అధికార పరిధి తదితర అంశాలను తెలుసుకోవచ్చు. చెరువుల హద్దులు, కాలువల లెక్కలు, ప్రభుత్వ భూముల వివరాలు, విపత్తు నిర్వహణ సమాచారంతో పాటు హైడ్రా కార్యకలాపాలన్నీ ఈ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

– హైదరాబాద్, బతుకమ్మ

### కెసిఆర్ వచ్చాక తెలంగాణ

## అప్పుల రాష్ట్రంగా మారింది

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇందిర శోభన్



2 లో

బీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు రాష్ట్ర ఆర్థిక స్థితి బాగుండేదని కెసిఆర్ వచ్చాక రాష్ట్రమును అప్పుల తెలంగాణగా మార్చారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇందిర శోభన్ విమర్శలు చేశారు. శుక్రవారం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి పక్ష నాయకుడిగా అసెంబ్లీకి రాకుండా ప్రజాధనం వృధా చేసున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటి వరకు దాదాపు 24కోట్లు ఖర్చు చేసారని, కేవలం 1000రోజుల్లో 3రోజులు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని ఇటువంటి ప్రతిపక్ష నాయకుడు ఉండటం మనకు సిగ్గుచేటని విమర్శించారు.

– నిజామాబాద్ సిటీ, బతుకమ్మ

### గతంలో జరిపిన టెస్ట్ మిల్లింగ్ రిపోర్టులను

## బహిర్గతం ఎందుకు చేయడం లేదో చెప్పాలి?

### రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డిమాండ్

2 లో

గతంలో ప్రభుత్వం జరిపిన టెస్ట్ మిల్లింగ్ రిపోర్టులను బహిర్గతం ఎందుకు చేయడం లేదో చెప్పాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని రైస్ మిల్లు యజమానులు అన్నారు.

– నిజామాబాద్ సిటీ, బతుకమ్మ




### కామారెడ్డి జిల్లాను వణికించిన

## ట్రాన్స్ ఫార్మర్ దొంగల ముఠా పట్టివేత

### విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ రాజేష్ చంద్ర

- ముగ్గురు అరెస్టు . . ఒకరు పరారీ
- 30 కిలోల కాపర్ వైర్ స్వాధీనం

2 లో



# కామారెడ్డి జిల్లాను వణికించిన ట్రాన్స్ ఫార్మర్ దొంగల ముఠా పట్టివేత

భిక్నూర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లాను వణికించిన ట్రాన్స్ ఫార్మర్ దొంగల ముఠాను కామారెడ్డి పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు. గత 5 నెలలుగా భిక్నూర్ మండలంలోని బస్వాపూర్, గుర్రకుంట, రామేశ్వరపల్లి, జంగంపల్లి, ర్యాగటపల్లి తో పాటు రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా ట్రాన్స్ ఫార్మర్ చోరీలు జరుగుతున్నాయని ట్రాన్స్ కో ఏఈ జాదవ్ బాలాజీ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారన్నారు. దర్యాప్తులో భాగంగా డీఎస్పీ ఎస్. మధుసూదన్ పర్యవేక్షణలో భిక్నూర్ సీఐ జె. నరేష్, సీసీఎస్ సీఐ సంతోష్ కుమార్ నేతృత్వంలో 4 స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సీసీ పుటేజీలు, టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా నిందితుల కదలికలను ట్రేస్ చేయగా గురువారం అర్ధరాత్రి మళ్ళీ చోరీకి వచ్చిన ముఠా కదలికలను గమనించిన పోలీసులు భిక్నూర్ లోని పరివార్ హోటల్ దగ్గర వల వేసి శుక్రవారం ఉదయం ముగ్గురిని పట్టుకున్నారు. వారిని బల్బీర్ సింగ్, రూప్ సింగ్, లకన్ గా గుర్తించారు. వీరంతా సొంత అన్నదమ్ములు కాగా మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. ఈ ముఠా ఒక్క కామారెడ్డి జిల్లాలోనే 29 చోట్ల, మెదక్ జిల్లాలో 23 చోట్ల చోరీలు చేసింది. మొత్తం 52 ట్రాన్స్ ఫార్మర్ చోరీలతో పాటు ఒక హత్యాయత్నం, ఒక ఇంటి దొంగతనంలో వీరి హస్తం ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు. అయితే బిక్కనూరు మండలంలోని రామేశ్వరపల్లి శివారులో చోరీ చేస్తుండగా అడ్డుకున్న అసిస్టెంట్ లైన్ మెన్ ప్రభాకర్ పై కూడా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డినట్లు ఎస్పీ తెలిపారు. ఈ ఘటనపై సెప్టెంబర్ 9న భిక్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైందని తెలిపారు. అయితే విచారణలో దొంగతనాల కారణం ఆన్ లైన్ బెట్టింగ్, విలాసాలకు డబ్బు కోసమే ఈ దొంగతనాలు చేస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు. పగలు రెక్కీ చేసి రాత్రి చోరీలకు పాల్పడేవారని వెల్లడించారు. గతంలో కూడా జైలుకు వెళ్లి వచ్చారని వారి వద్ద నుండి 30 కిలోల కాపర్ వైర్, యమహా ఎఫ్ జెడ్ బైక్, కట్టర్లు, పానాలు, రింగ్ పానాలు, రాడ్లు, ఆక్సర్ బ్లేడ్లు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించమని ఎస్పీ తెలిపారు.

# కెసిఆర్ వచ్చాక తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారింది

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పులను కడ్తూ, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని ఇవి ప్రతి పక్ష నాయకులకు కనపడట్లేదా అని ప్రశ్నించారు? తెలంగాణలో ఉన్న ప్రతి గ్రామంలో ఉన్న ప్రజలకు కెసిఆర్ గురించి బీఆర్ఎస్ గురించి తెలిసేలా కాంగ్రెస్ నాయకులు వివరించాలన్నారు. 1000రోజుల పాలనను అసెంబ్లీలో చర్చిస్తారానే ఉద్దేశ్యంతో కేటీఆర్, హరీష్ రావ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ ముందు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించరని, స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసారని, మహిళా పోలీసుల ముందు చొక్కాలు విప్పి నీచంగా ప్రవర్థించరాని, ఇటువంటి వాటిని తెలంగాణ సమాజం క్షమించదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితమ్మ, సునీత లక్ష్మరెడ్డి, కోవా లక్ష్మి లను అడ్డం పెట్టుకొని బిఆర్ ఎస్ డ్రామాలు చేస్తుందని, వీళ్ళు ఒక్కపుడు కాంగ్రెస్ పార్టీలో అధికారం అనుభవించి కారు పార్టీ లోకి వెళ్లారని, ఇప్పటికయినా వీళ్ళు గులాబి పార్టీ మాయలో పడి తెలంగాణ ప్రజలకు మోసం చేయకుండా ఉండాలని తెలిపారు. రాష్ట్రలో అనేక సార్లు బిఆర్ఎస్ పార్టీ దళితులను అన్ని రకాలుగా మోసం చేస్తూనే ఉందని, అ పార్టీకి దళితులు తగిన గుణ పాఠం చెబుతారన్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు నగేష్ రెడ్డి మాట్లాడ్తూ మా ప్రభుత్వం వచ్చి సుమారు 1000రోజులు పూర్తి అయినది. దాంట్లో భాగంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఏదైతే వాగ్దానాలు చేసామో అవి తుచా తప్పకుండ అమలు చేసాం. మరి ఫార్మ్ హౌస్ లో పడుకున్న కెసిఆర్ మా పార్టీ మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకంగా నినాదాలు, ధర్నాలు చేయండి అని పిలుపునివ్వడం అదే సమయంలో అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న సమయంలో కెసిఆర్ సూచనల మేరకు ఒక పక్కన అల్లుడు, కుమారుడు వారి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి మన స్పీకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం, మహిళల ముందు చొక్కాలు విప్పుకొని అసభ్యకరంగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి , తాత మధు లపై సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. స్పీకర్ ని అవమానించినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. కెసిఆర్ ని నిద్రలేపెందుకు మా నాయకులు నర్సారెడ్డి 1000డప్పులతో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేస్తే ఆ ప్రదేశంను పసుపు నీళ్లతో శుభ్రం చేయడం దొరల అహంకారని తెలియజేస్తుందని రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కి రాష్ట్రలో పుట్టగతులు ఉండవని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శరత్, రత్నాకర్ గౌడ్, గాదారి గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ గౌడ్, బున్నే రవిందర్, జిల్లా ాు సెల్ అధ్యక్షులు యాదగిరి, సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, ఫిషిరీస్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా కోశాధికారి భక్త వత్సలం, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, పోల ఉషా, స్వప్న, మాజీ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్, రఘు, సాయికుమార్, గణేష్, సుభాష్, రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో జరిపిన టెస్ట్ మిల్లింగ్ రిపోర్టులను బహిర్గతం ఎందుకు చేయడం లేదో చెప్పాలి?




నిజామాబాద్ నగరంలోని ధర్నా చౌక్ వద్ద నిజామాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ , దీ నిజామాబాద్ డిస్టిక్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చౌక్ లో దర్నా నిర్వహించారు. రైస్ మిల్లర్స్ అందరూ పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మోటూరి దయానంద్ గుప్తా, కార్యదర్శి వడ్డీ మోహన్ రెడ్డి, ది నిజామాబాద్ డిస్టిక్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కాపర్తి శ్రావణ్ మీడియాతో మాట్లాడుతూ రైస్ మిల్లర్ లకు 2016 నుంచి రావాల్సిన మిల్లింగ్ చార్జీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అలాగే మిల్లింగ్ చార్జిని రూ.150కి పెంచాలని కోరారు. సీఎంఆర్ కింద క్వింటాల్కు ఇవ్వాల్సిన ఔటర్న్ 67 కిలోల బియ్యం తో రైసిమిల్లర్ లకు తీవ్ర నష్టం జరుగుతోందని వాపోయా రు. ఔటర్న్ నిష్పత్తిని ఖరీఫ్, రబీ పంటలకు వేర్వేరుగా నిర్ధారించాలని డిమాండ్ చేశారు. విజిలెన్స్, ఎన్ఫోర్స్మెం ట్, టాస్కోర్స్ ఆకస్మిక దాడులను వెంటనే నిలిపివే యాలని, మిల్లర్లతో ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. ఎఫ్సీఐ కఠినమైన నిబంధనలను కొంత మేర సడలించాలని, ఖరీఫ్ ధాన్యాన్ని పూర్తిగా రా రైస్ గా, రబీ ధాన్యాన్ని పూర్తిగా బాయిల్ రైస్ గా మాత్రమే స్వీకరించాలన్నారు. 2022-23 రబీ టెం డర్ ధాన్యం ధరను న్యాయబద్ధంగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. మిల్లర్లను ఇబ్బంది లకు గురి చేయొద్దని, సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైస్ మిల్లుల యజమానులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఉత్తర్వులు

# తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ పాఠశాలలు

రాష్ట్రంలో భద్రాది కొత్తగూడెం జిల్లాలో 113 స్కూళ్ళు, మంచిర్యాల్ లో 104 స్కూళ్ళు, హైదరాబాద్ 111 స్కూళ్ళలో మాత్రమే ఫీజులను ప్రదర్శించి సెంచరినీ దాటడం విశేషం. రాజన్నసిరిసిల్లా జిల్లాలో ఒక్క స్కూల్ కూడా ఫీజుల బోర్డుపై ప్రదర్శించలేదంటే విద్యాశాఖాధికారుల తీరు ఎలా ఉందో పరిస్తితి చెబుతుంది. వనపర్తి జిల్లాలో ఒక స్కూల్, నారాయణపేట్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట్, సంగారెడ్డి, కొమురంభీం అసీఫాబాద్ జిల్లాలో రెండు చొప్పున స్కూళ్ళలో బోర్డులపై ఫీజులను ప్రదర్శించాయి. నిజామాబాద్ జిల్లాలో 83, కామారెడ్డి జిల్లాలో 5 స్కూళ్లు మాత్రమే ఫీజులను ప్రదర్శించడం విశేషం. ప్రభుత్వం ఫీజుల నియంత్రణకు పాటుపడుతుంటే విద్యాశాఖాధికారులు మాత్రం నిద్రమత్తును వీడడం లేదు.

# అంగన్వాడీ టీచర్‌తో అసభ్య ప్రవర్తనపై ఎంపీ అర్వింద్ ఆగ్రహం

మహిళా ఉద్యోగి పట్ల అనుచిత ప్రవర్తనకు తావు లేదని, ఇటువంటి ఘటనలను పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించదని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన ఎంపీ అర్వింద్, బాధిత అంగన్వాడీ టీచర్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. జరిగిన పరిణామాల పట్ల తన తరఫున క్షమాపణలు తెలియజేస్తూ, బాధితురాలికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంగన్వాడీ టీచర్‌తో పాటు ఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన తోటి అంగన్వాడీ టీచర్లను కూడా ఎంపీ అభినందించారు. ఉద్యోగులు తమ విధులను స్వేచ్ఛగా, గౌరవప్రదమైన వాతావరణంలో నిర్వహించేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. అదేవిధంగా, ఈ వ్యవహారంలో అంగన్వాడీ సూపర్వైజర్‌ను కూడా బెదిరించినట్లు వచ్చిన ఆరోపణలను ఎంపీ తీవ్రంగా పరిగణించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకుని, బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకునేలా మాట్లాడతామని ఎంపీ అర్వింద్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకనుగుణంగా ఘటనను రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ రావు, జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్ ల దృష్టికి తీసుకెళ్లి పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా ఉద్యోగుల గౌరవం, భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఎంపీ స్పష్టం చేశారు. పార్టీకి చెందిన వ్యక్తి అయినా, ఇతరులైనా చట్టానికి ఎవరూ అతీతులు కాదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధిత అంగన్వాడీ టీచర్, తనకు ఫోన్ చేసి ధైర్యం చెప్పడంతో పాటు ఘటన పట్ల విచారం వ్యక్తం చేసి క్షమాపణలు కోరిన ఎంపీ అర్వింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అండగా ఉంటామని భరోసా ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# హైడ్రా వెబ్‌సైట్‌ను ప్రారంభించిన కమిషనర్



### అత్యవసర సహాయానికి 1070

హైడ్రా 24 గంటల అత్యవసర హెల్ప్‌లైన్ 1070 వివరాలను పోర్టల్‌లో ప్రముఖంగా పొందుపరిచారు. చెట్లు కూలిపోవడం, అగ్ని ప్రమాదాలు, రహదారులపై నీరు నిలవడం, వరదలు, సహాయక చర్యలు, ఇతర విపత్తు సంబంధిత అత్యవసర పరిస్థితులపై పౌరులు ఈ నంబరుకు సమాచారం ఇవ్వవచ్చు.

### ఫైర్ ఎన్‌వోసీ సేవలు

హైడ్రా పోర్టల్ ద్వారానే ఫైర్ సేఫ్టీ ఎన్‌వోసీలకు దరఖాస్తు చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉంది. భవన యజమానులు, నిర్మాణదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడంతో పాటు తమ దరఖాస్తు ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు. సంబంధిత అధికారులు శాఖ డ్యాష్‌బోర్డు ద్వారా దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకునే వీలుంది.

### నీరు నిలిచే ప్రాంతాలను ముందే తెలుసుకోవచ్చు

భారీ వర్షాలు, వరదల సమయంలో నీరు నిలిచే అవకాశం ఉన్న కీలక ప్రాంతాల వివరాలను అందుబాటులో ఉంచారు. జిహెచ్ఎంసీ , సిఎంసీ , ఎమ్ఎంసీ కమిషనరేట్ల పరిధిలోని వాటర్‌లాగింగ్, వరద ప్రభావిత ప్రాంతాలకు సంబంధించిన మ్యాప్‌లను వేర్వేరుగా చూడవచ్చు. దీంతో భారీ వర్షాల సమయంలో అధికారులు పర్యవేక్షించే ముఖ్య ప్రాంతాలను పౌరులు ముందుగానే తెలుసుకునే అవకాశం ఉంటుంది.

### వర్షపాతం.. వాతావరణ సమాచారం

పోర్టల్ ద్వారా లైవ్ రైన్‌ఫాల్ మ్యాప్స్, రోజువారీ వర్షపాతం వివరాలు, వాతావరణ అంచనాలు, హైదరాబాద్ డాప్లర్ రాడార్ సమాచారం అందుబాటులో ఉంటుంది. ముఖ్యంగా వర్షాకాలంలో, భారీ వర్షాల సమయంలో ప్రజలు తాజా వాతావరణ పరిస్థితులను తెలుసుకునేందుకు ఇవి ఉపయోగపడతాయి.

### ఎఫ్‌టీఎల్, చెరువులు, బఫర్ జోన్ల వివరాలు

హైడ్రా వెబ్‌సైట్ నుంచి హెచ్ ఎం డీ ఎ లేక్స్ పోర్టల్ ను నేరుగా సందర్శించి చెరువులకు సంబంధించిన ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్ టీ ఎ ల్ ) వివరాలను తెలుసుకోవచ్చు. చెరువులు, ఇతర జలాశయాల చుట్టూ అమల్లో ఉండే ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ నిబంధనలపై కూడా పోర్టల్‌లో సమాచారం అందుబాటులో ఉంటుంది. చెరువుల సమీపంలో భవన నిర్మాణం లేదా ఇతర అభివృద్ధి పనులు చేపట్టే ముందు వర్తించే నిబంధనలను తెలుసుకునేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుంది.

### మీ భూమి స్థితి తెలుసుకోండి – భూ భారతి

తెలంగాణ ప్రభుత్వానికి చెందిన భూ భారతి పోర్టల్‌కు హైడ్రా వెబ్‌సైట్‌లో నేరుగా లింక్ అందుబాటులో ఉంది. భూమి కొనుగోలు, ఇతర లావాదేవీలు చేపట్టే ముందు సర్వే నంబర్ లేదా పట్టాదారు వివరాల ఆధారంగా అందుబాటులో ఉన్న భూ రికార్డులను పరిశీలించుకునే అవకాశం హైడ్రా కల్పించింది.

### హైడ్రా పునరుద్ధరించిన చెరువుల వివరాలు

చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణకు హైడ్రా చేపడుతున్న కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం, తాజా వివరాలు కూడా పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి. వార్తలు, అప్‌డేట్లు, ఫోటోలు, వీడియోల ద్వారా హైడ్రా చేపడుతున్న క్షేత్రస్థాయి కార్యక్రమాలు, చెరువుల పరిరక్షణ చర్యలు, ఇతర అభివృద్ధి పనులను ప్రజలు తెలుసుకోవచ్చు. హైడ్రా అధికారిక ప్రకటనలు, ప్రెస్ రిలీజ్‌లు, క్షేత్రస్థాయి కార్యకలాపాలు, ముఖ్యమైన ప్రజా సమాచారం కోసం ప్రత్యేకంగా న్యూస్ , ఫ్లాష్ న్యూస్ విభాగాలను ఏర్పాటు చేశారు. దీంతో హైడ్రాకు సంబంధించిన తాజా అధికారిక సమాచారాన్ని ప్రజలు ఒకేచోట తెలుసుకోవచ్చు.

# గంగారం తండాలో 'ఫ్రైడే - డ్రైడే' కార్యక్రమం



ఇందల్వాయి, బతుకమ్మ :మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు ఇళువిధులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు గ్రామస్తులకు సూచించారు. ప్రతీ శుక్రవారం 'డ్రైడే'గా పాటించి, ఇళ్లలోని పాత టైర్లు, కూలర్లు, పగిలిన కుండలు, పూల కుండీలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆశా వర్కర్లు విస్తృతంగా ప్రచారం చేశారు. దోమల ఉత్పత్తిని అరికట్టడం ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి తీవ్రమైన సీజనల్ వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని ఆరోగ్య నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో తిర్మన్ పల్లి హెల్త్ సెంటర్ వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎం నిర్మల రాణి. ఆశా వర్కర్లు,పాశం జ్యోతి, గ్రామపంచాయతీ ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి

## ధర్నాచౌక్‌లో బ్యాంకు ఉద్యోగుల భారీ సమ్మె




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఐదు రోజుల పని విధానాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రధాన డిమాండ్‌తో పాటు బ్యాంకు ఉద్యోగులు, అధికారులు గత 11 సంవత్సరాలనుండి ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్ బియూ) ఇచ్చిన దేశవ్యాప్త సమ్మె పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లాలో భారీ ధర్నా ని4ర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాదు యూనిట్ కన్వీనర్ రమేష్, గురునాథ్ లు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు,ఆర్ బిఐ, ఎన్ఏబీఏఆర్ డీ, ఎస్ ఈబీఐ, ఎల్ఐసి వంటి సంస్థలకు ఇప్పటికే 5 రోజుల పని విధానం అమలులో ఉందని,బ్యాంకులకి కూడా ఇప్పటికే సానుకూల పరిణామాలు చోటుచేసుకున్నప్పటికీ, అమలులో జరుగుతున్న జాప్యాన్ని ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. "బ్యాంకు ఉద్యోగులు పని వేళలు ముగిసిన తర్వాత కూడా పెండింగ్ పనులను పూర్తి చేస్తున్నారు. సెలవు రోజుల్లో సైతం విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. సాంకేతికత పెరిగినా పని భారం మాత్రం తగ్గలేదు. ఉద్యోగుల పని--జీవిత సమతుల్యత కోసం 5 రోజుల పని దినాలను వెంటనే అమలు చేయాలని నాయకులన్నారు. బ్యాంకుల లాభాల్లో ఉద్యోగుల కృషి కీలకమని పేర్కొంటూ న్యాయమైన పీఎల్ఐని అందరికీ సమానంగా, పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి ఉద్యోగులపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలని కోరారు. ఎన్ పీఎస్ స్థానంలో ఎపీఎస్ పునరుద్ధరణ, పెన్షన్ సమస్యల పరిష్కారం, రిటైర్డ్ ఉద్యోగుల వైద్య బీమా భారాన్ని తగ్గించడం తదితర సమస్యలను కూడా పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. "5 రోజుల పని దినాలు,తగినంత సిబ్బంది, గ్రాట్యుటీ పెంపు, ఎన్ పీఎస్ లో అదనంగా జమ చేసే 4% చందాపై ఆదాయపు పన్ను మినహాయింపు, పెన్షన్ అప్డేషన్ వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, ఐబీఏ సానుకూలంగా పరిగణించి వెంటనే పరిష్కరించాలి, లేనియెడల ఇదివరకే ప్రకటించిన విధంగా నెల చివరన జరిగే మూడు రోజుల సమ్మెకు అక్టోబర్ లో నిరవధిక సమ్మెకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. సమ్మెను విజయవంతం చేసిన బ్యాంకు ఉద్యోగులకు , అధికారులకు , ఈ సమ్మెకు సంఘీభావం తెలిపిన ఇతర ట్రేడ్ యూనియన్లకు యూఎఫ్ బీయూ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మెలో నిజామాబాద్ జిల్లాలోని వివిధ బ్యాంకులకు చెందిన సుమారు 1000 మంది ఉద్యోగులు, అధికారులు పాల్గొని సమ్మెను విజయవంతం చేశారన్నారు. ఈ సమ్మెలో యూఎఫ్ బీయూ నాయకులు రాజు, మనోజ్ సింగ్ , వంశీ, సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ధర్మ పోరాట దీక్ష విజయవంతం




ఇందూర్, బతుకమ్మ : కేంద్రం చేపడుతున్న జాతీయ జనగణనలో బీసీ కులగణన అంశం లేకపోవడాన్ని నిరసిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీల ధర్మ పోరాట దీక్షకు పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పులాంగ్ చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ ప్రజలు బీసీల ధర్మ పోరాట దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ బీసీ కులగణనను చేపడతామని కేంద్ర ప్రభుత్వం ఏదైతే క్యాబినెట్లో తీర్మానించి ఈరోజు వెనుకడుగు వేయడం సమంజసం కాదని, వెంటనే కేంద్ర ప్రభుత్వం జాతీయ జనగణనలో బిసి కుల గణన అంశాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎప్పుడో వంద సంవత్సరాల క్రిందట బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన బీసీ కులగణన తర్వాత ఇప్పటి వరకు బీసీల కుల గణన చేపట్టకపోవడం శోచనీయమని అన్నారు. ఈ దేశంలో ఉన్న ప్రతి ఒక్క జంతువు లెక్క ప్రభుత్వం దగ్గర ఉంది కానీ బీసీల లెక్క లేకపోవడం విచారకరమన్నారు. బీసీలు ఎంతమంది ఉన్నారు అనే అంశం తెలిస్తే ఎక్కడ తమ పీఠాలు కదిలిపోతాయోనని బీసీల కులగణనను ప్రభుత్వాలు చేయడం లేదన్నారు. బిసి కుల జరిగిన రోజే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. వెంటనే బీసీ కులగణణ అంశాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్సా ఆంజనేయులు, కొయ్యాడ శంకర్, శ్రీలత, బగ్గలి అజయ్, కొట్టూర్ చంద్రకాంత్, సాయి బసవ, అపర్ణ, సురేందర్, సదానంద్, గంగాధర్, ఆర్టీసీ శ్రీనివాస్, నరసయ్య, అనిల్, జయ, రుక్మిణి, నరేందర్, దారం భూమన్న, సత్యనారాయణ, అంకంరావు తదితర బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేజేఎల్ పౌల్ట్రీ గేటు ఎదుట కార్మికుల బైఠాయింపు..



బిక్కనూర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండల కేంద్రంలోని కేజేఎల్ పౌల్ట్రీ సంస్థలో పనిచేస్తున్న కార్మికులు శుక్రవారం కార్యాలయం ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని, కార్మిక చట్టాల ప్రకారం దక్కాల్సిన సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు.గత రెండేళ్లుగా యాజమాన్యం తమకు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని కార్మికులు ఆరోపించారు. నెలవారీ జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి నెలా 12 తేదీలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బకాయి ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేసి తమ ఇబ్బందులను తొలగించాలని కోరారు.సంస్థలో ఏళ్ల తరబడి పనిచేస్తున్నప్పటికీ తమకు ఇప్పటివరకు కార్మిక గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించలేదని కార్మికులు ఆరోపించారు. కార్మిక చట్టాల ప్రకారం తమకు దక్కాల్సిన హక్కులు, సౌకర్యాలను కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు.ద

వేతనాల చెల్లింపుతో పాటు ప్రయోజనాలు చట్టబద్ధమైన అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బకాయి వేతనాలను వెంటనే చెల్లించి, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించి తమకు న్యాయం చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేంత వరకు విధుల్లోకి వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. యాజమాన్యం స్పందించి తమ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

# వ్యాసరచన పోటీలో పాల్గొన్న క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు



ఆర్మూర్, బతుకమ్మ : విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలుగులోకి తీసుకురావాలనే సదుద్దేశంతో వేల్పూర్ రెవెన్యూ శివారులో గల కుండలిని జ్ఞాన యోగి అవధూత శ్రీ శ్రీ శ్రీ గోవింద గిరి స్వామి దివ్య యోగాశ్రమంలో శుక్రవారం ఆర్మూర్ మండలంలోని క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు "కృతజ్ఞత" అనే అంశంపై వ్యాసరచన పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన ఆధ్యాత్మికవేత్త, ధర్మ ప్రచారకులు శ్రీ రాఘవేంద్ర స్వామి, కమిటీ సభ్యులు జ్యోతి ప్రకాశనం చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం తెలుగు, ఆంగ్లభాషలో 178 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మందాపురం లింబాద్రి గౌడ్ కొయ్యల రాఘవేందర్, కూశన్నగారి నర్సయ్య,అబ్బగోని జగదీశ్వర్ గౌడ్, నోముల గంగారెడ్డి, సాయిరాం బాలరాజ్, గడ్డం మల్లేష్, కొండ అశోక్ గౌడ్, మహేందర్, కంకణాల రాజేశ్వర్, తీగల రఘు, కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సొత్తును రికవరీ చేసిన కమ్మర్‌పల్లి పోలీసులు.

## బాధితురాలికి అందజేత




కమ్మర్ పల్లి, బతుకమ్మ:చుట్టం చూపుకై చౌట్ పల్లికి వస్తూ మార్గ మధ్యలో తన బంగారం, డబ్బులు, మొబైల్ పెట్టుకొన్న పర్సు పోగొట్టుకోగా పర్సును, అందులో ఉన్న సొత్తును రికవరీ చేసి భాధితురాలికి అంద జేసిన ఘటన కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.సారంగాపూర్‌కు చెందిన జులేఖా బేగం గురువారం నిజామాబాద్ నుండి చౌట్‌పల్లికి బంధువుల వివాహానికి ఆటోలో వస్తుండగా తన పర్స్ పోగొట్టుకున్నారు. అందులో ఒక తులం బంగారు కమ్మలు, రూ. 1,000 నగదు, తన సెల్ ఫోన్ ఉన్నాయి.ఈ విషయమై బాధితురాలు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన కమ్మర్‌పల్లి ఎస్ఐ సిహెచ్. సతీష్, ఏఎస్ఐ ఎం. వెంకట్ కుమార్, కానిస్టేబుల్ కె. దినేష్‌లను రంగంలోకి దింపారు. సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా పర్సును ట్రేస్ చేసిన పోలీసులు పర్సును స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం భాధితురాలిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి సురక్షితంగా తన బంగారం కమ్మలు, నగదు రూ. 1000, మొబైల్ లను అందజేశారు. పోగొట్టుకున్న పర్సును అనతికాలంలో వెతికి పట్టుకుని, బాధితురాలికి అందజేయడంలో సమర్థవంతంగా వ్యవహరించిన ఎస్ఐ సిహెచ్. సతీష్, ఏఎస్ఐ వెం. వెంకట్ కుమార్, కానిస్టేబుల్ కె. దినేష్‌లను ఉన్నతాధికారులు అభినందించారు. అత్యవసర సమయాల్లో ప్రజలు 'డయల్ 112' సేవలను ఉపయోగించుకోవాలని ఎస్సై సూచించారు. ?ఈ సందర్భంగా జులేఖా బేగం కుటుంబ సభ్యులు కమ్మర్‌పల్లి పోలీసులకు తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉచిత కుట్టుమిషన్ల దరఖాస్తుల గడువును పొడగించాలి


## బీసీ వెల్ఫేర్ అధికారి సాయికుమార్‌కు వినతి



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బీసీ మహిళలకు ఉచిత వెయ్యి కుట్టుమిషన్ల పంపిణీ దరఖాస్తులకు గడవు పొడగించాలని బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొట్టూర్ చంద్రకాంత్ ప్రభు త్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం బీసీ వేల్ఫేర్ అధికారి సాయికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా కొట్టూర్ చంద్ర కాంత్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేది లోగా ఉచిత కుట్టుమిషన్లకు దరఖా స్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించిందని కానీ 12 రెండవ శని వారం, 13 ఆదివారం, 14 వినాయకచవితి వరుస సెలవులు వస్తు న్నయన్నారు. కుల, ఆధాయ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారివి ఎమ్మార్వో కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్నాయని దీంతో దరఖాస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరికొంత సమ యం పొడగిస్తే కుల, ఆదాయ సర్టిఫికెట్ల దరఖాస్తులు చేసుకున్నా వారు సైతం ఉచిత కుట్టుమిషన్ల కోసం దరఖాస్తు చేసుకునే వీలుం టుందన్నారు. కావున ఈ విషయాన్ని ప్రభుత్వానికి, ఉన్నతాధికారుల ద-ష్టికి తీసుకెళ్లాలని కోరారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడించిన రైతులు

భిక్కనూరు, బతుకమ్మ :భిక్కనూరు మండలంలో విద్యుత్ సరఫరా తీరు పై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రీ ఫేస్ కరెంటు సక్రమంగా లేక పంటలు ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ పెద్ద మల్లారెడ్డి, కంచర్ల గ్రామాల రైతులు శుక్రవారం పెద్ద మల్లారెడ్డి సబ్ స్టేషన్ ను ముట్ట డించారు. వోల్టేజ్ సరిగా లేకపోవడంతో మోటార్లు కాలిపోతున్నాయని సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్య క్తం చేశారు. గత కొన్ని రోజులుగా 3 ఫేస్ కరెంటు సరిగా ఇవ్వడం లేద ని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. విషయం తెలుసుకున్న ట్రాన్స్ కో అధికారులు, పోలీసులు వెంటనే సం ఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చించారు. రైతుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని ట్రాన్స్ కో ఏఈ సంకీర్త్ హామీ ఇచ్చారు. దీంతో రైతులు శాంతించి వెనుదిరిగారు



## ఇస్రోలో శిక్షణకు సిరిసిల్ల యువకుడు వీఎస్ఎస్‌సీలో సిరిగిరి తేజస్విన్ వర్మ ఎంపిక

### ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో ప్రతిభకు దక్కిన అవకాశం



సిరిసిల్ల, బతుకమ్మ : అంతరిక్ష రంగంలో దేశానికి సేవలందిస్తున్న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో సిరిసిల్ల యువకుడు సిరిగిరి తేజస్విన్ వర్మ శిక్షణకు ఎంపికయ్యారు. ఇస్రోకు చెందిన ప్రతిష్టాత్మక విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ , తిరువనంతపురంలో ఏరోస్పేస్ ఇంజనీర్గా గా ఆయన ఎంపికయ్యారు. ఈ మేరకు వీఎస్ఎస్‌సీ అధికారులు తేజస్విని వర్మకు ఆఫర్ లెటర్ అందజేశారు. చెన్నై ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కాలేజీలో విద్యాభ్యాసం చేసిన సిరిసిల్ల పట్టణానికి చెందిన తేజస్విని వర్మ చెన్నైలోని ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్/ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విద్యను అభ్యసించారు. ఇంజినీరింగ్ విద్య పూర్తిచేసిన అనంతరం ఏరోస్పేస్ రంగంలో తన ప్రతిభను చాటుకునే దిశగా ముందుకు సాగుతున్న ఆయనకు ఇస్రోలోని వీఎస్ఎస్‌సీలో శిక్షణకు ఎంపిక కావడం కీలకమైన మైలురాయిగా నిలిచింది. సిరిసిల్లకు చెందిన యువకుడు దేశంలోని ప్రతిష్టాత్మక అంతరిక్ష పరిశోధనా సంస్థలో శిక్షణకు ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. తేజస్విని వర్మ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి అంతరిక్ష రంగంలో దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు. యువతకు ఆయన ఎంపిక స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు.

## భారీ గణేష్ విగ్రహాల రాకపై ప్రత్యేక నిఘా

### కమ్మర్‌పల్లి చెక్‌పోస్టును తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



కమ్మర్ పల్లి, బతుకమ్మ : వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో భారీ గణేష్ విగ్రహాలు నిజామాబాద్ వైపు తరలివచ్చే క్రమంలో భద్రతా చర్యల్లో భాగంగా కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ గుడి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టును శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తనిఖీ చేశారు. కోరుట్ల వైపు నుంచి నిజామాబాద్ వైపు తరలిస్తున్న భారీ గణేష్ విగ్రహాలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించడం , వాహనాల రాకపోకలను పర్యవేక్షించడం , విగ్రహాల పరిమాణం , తరలింపు మార్గం , నిర్వాహకుల వివరాలు తదితర అంశాలను నమోదు చేయడం కోసం ఈ ప్రత్యేక చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి భారీ గణేష్ విగ్రహానికి సంబంధించిన వివరాలను పద్ధతిగా నమోదు చేయడంతో పాటు , విగ్రహాల తరలింపు సమయంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా , ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే భారీ విగ్రహాలను తరలించే వాహనాల్లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా , వాహనాలకు అవసరమైన పత్రాలు ఉన్నాయా , డ్రైవర్లు నిబంధనలు పాటిస్తున్నారా అనే అంశాలను కూడా పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతమైన , సురక్షితమైన వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని , గణేష్ ఉత్సవ నిర్వాహకులు పోలీసులకు సహకరించి ట్రాఫిక్ మరియు ప్రజా భద్రతకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు మైనార్టీ గురుకుల విద్యార్థి ఎంపిక

కామారెడ్డి, బతుకమ్మ: కామారెడ్డి మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి ఎన్. అభిలాష్ గౌడ్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్స్ పోటీలకు ఎంపికయ్యారు. హన్మకొండ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో పాల్గొని సిల్వర్ మెడల్ (రెండవ స్థానం) సాధించినట్లు తెలిపారు. ఈనెల 16న పాండిచ్చేరిలో జరిగే 37వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్స్-2026 కి ఎంపికయ్యాడని ఆ పోటీల్లో పాల్గొననున్నట్లు మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థి అభిలాష్ గౌడ్ ను ఘనంగా సన్మానించి ప్రోత్సహించినట్లు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి ,భరత్, మనోజ్ కుమార్,నర్సాగౌడ్,ప్రేమ్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## భీంగల్ పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించిన సీపీ సాయిచైతన్య






భీంగల్, బతుకమ్మ : భీంగల్ పోలీస్ స్టేషన్ ను పోలీసు కమిషనర్ సాయిచైతన్య గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపీ పోలీస్ స్టేషన్ ను మొత్తం కలియ తిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రిసిప్షన్ సెంటర్ల పనితీరును , కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. 5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు సూచించి, ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున , తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని , ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గెమింగ్ యాప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిశీచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎ.సి.పి వెంకటేశ్వర్ రెడ్డి , భీంగల్ సి.ఐ పొన్నం సత్యనారాయణ గౌడ్ , భీంగల్ ఎస్.ఐ తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆటవి అమరవీరుల దినోత్సవం



ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి ఆటవి రేంజ్ పరిధిలోని వివిధ గ్రామాలలో శుక్రవారం జాతీయ అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఇందల్వాయి రేంజ్ అధికారి ఎఫ్ ఆర్ ఓ ల అసోసియేషన్ బాసర జోన్ ఉపాధ్యక్షులు రవి మోహన్ బట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అమరవీరుల కోసం నివాళులర్పించారు, మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో ఆటవిశాఖ ఆధ్వర్యంలో వాహనాల ర్యాలీని నిర్వహించారు, ఆటవిశాఖ రేంజ్ అధికారి రవి మోహన్ బట్ మాట్లాడుతూ అమరవీరుల ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు, విధి నిర్వహణలో అనేకమంది మృతి చెందారని ఆయన గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో ఇందల్వాయి రేంజ్ పరిధిలోని వివిధ సెక్షన్ అధికారులు, బీట్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు



## బీజేవైఎం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్..



ఇందల్వాయి, బతుకమ్మ : ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామ ఉపసర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్.గౌడ్ (శీను)ను భారతీయ జనతా పార్టీ యువ మోర్చా (బీజేవైఎం) మండల అధ్యక్షుడిగా నియమించారు. నిజామాబాద్ జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు కులాచారి దినేష్ ఆదేశాల మేరకు శ్రీనివాస్ గౌడ్ ను బీజేవైఎం మండల అధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శీను మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి, యువతను బీజేవైఎం వైపు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. బీజేవైఎం మండల అధ్యక్షుడిగా తనను ఎంపిక చేసినందుకు జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువత సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని శీను పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపి, సాయికుమార్, రాజు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా నాయకులు, రాజన్న, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిభావంతోనే వినాయక మండపాలకు విరాళాలు



ఇందూర్, బతుకమ్మ : భక్తిభావంతోనే వినాయక మండపాలకు ధన్ పాల్ లక్ష్మీభాయి విఠల్ గుప్త చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతియేటా విరాళాలు అందిస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ధన్ పాల్ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని మార్వాడి గల్లి లో గల కార్యాలయంలో వినాయక ఉత్సవ నిర్వాహకులకు చెందాలను రాశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .ఇందూరు యువత భక్తి మార్గంలో నడవాలని సూచించారు. వినాయక ఉత్సవాలను హిందూ సాంప్రదాయం ప్రకారం ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా శాంతియుతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం తమ ట్రస్టు ద్వారా సహకారం అందిస్తామని గత సంవత్సరం 725 మండపాలకు అందించినట్లు పేర్కొన్నారు. భగవంతుడి ఆశీర్వాదంతో ఈ ఏడాది కూడా వచ్చిన వారందరికీ తన వంతు సహకారం ఉంటుందన్నారు. వినాయకుడు కేవలం ఒక పండుగకు సంబంధించిన దేవుడు కాదని సంస్కృతి సనాతన ధర్మం ఐక్యతకు ప్రతీక అని చెప్పారు. వినాయకుడిని పూజిస్తే విఘ్నాలు తొలగి శుభాలు జరుగుతాయన్నారు. ఇంటింటా గణపతి పూజా చాలాకాలంగా ఉన్నప్పటికీ సామూహిక ఉత్సవాలకు బాలగంగాధర్ తిలక్ ప్రోత్సహించాడని గుర్తు చేశారు. దీనిద్వారా ప్రజలు ఒకచోట చేరి సామూహిక ఐక్యతను పెంపొందించుకొనే అవకాశం ఉంటుందన్నారు. శనివారం కూడా ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఉంటుందన్నారు.

## బోర్లం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### ప్రజాపాలనలో భాగంగా లబ్ధిదారులకు కార్డులు అందజేత

బాన్సువాడ బతుకమ్మ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బోర్లం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికీ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోర్లం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, మాజీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మన్నె విట్టల్, శ్రావణి దేవేందర్ రెడ్డి, వార్డు సభ్యులు షేక్ మహబూబ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కాదిరెడ్డి రమేష్, బోడ మోహన్, బోర్లం సోషల్ మీడియా ఇన్‌చార్జి బ్యాగరి సాయిలు, గ్రామపంచాయతీ సెక్రటరీ గంగుల శివాజీ, జీపీఓ రవీందర్, అశోక్, భాస్కర్ పంతులు తదితర రాజకీయ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్లపై తనిఖీలు ఆపాలి... బకాయిలు చెల్లించాలి

### ఆరు డిమాండ్లు పరిష్కరించాలి..
### లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె.
### రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు.





బాన్సువాడ బతుకమ్మ : రైస్ మిల్లర్లపై రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న విజిలెన్స్, పౌరసరఫరాల శాఖ తనిఖీలను తక్షణమే నిలిపివేయాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుండా తనిఖీలు, కేసులు, అరెస్టులతో మిల్లర్లను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని ఆ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బాన్సువాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రైస్ మిల్లర్ల ప్రతినిధులు మాట్లాడుతూ.. మిల్లింగ్ చేసిన సీఎంఆర్ బియ్యానికి సంబంధించిన బకాయిలతో పాటు మిల్లింగ్, హమాలీ, రవాణా చార్జీలు కూడా చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కోట్ల రూపాయల బకాయిలు చెల్లించకుండా మిల్లర్లపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి సమయంలో తనిఖీలు నిర్వహించడం, కేసులు నమోదు చేయడం, అరెస్టులు చేయడం వల్ల మిల్లర్లలో భయాందోళనలు నెలకొంటున్నాయని అన్నారు. ప్రభుత్వం ముందుగా మిల్లర్లకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేసి, వారి సమస్యలపై ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారం చూపాలని కోరారు. ఆరు డిమాండ్లు పరిష్కరించాలి 25 ఏళ్ల క్రితం నిర్ణయించిన అవుట్‌టర్న్ రేషియోను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టెస్ట్ మిల్లింగ్ ద్వారా సవరించాలని మిల్లర్లు డిమాండ్ చేశారు. గత ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న మిల్లింగ్ చార్జీలను వెంటనే చెల్లించాలని కోరారు. ధాన్యం అందించిన మూడు నెలల్లోపు మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ప్రభుత్వం సేకరించాలని, ఎండాకాలం పంటలో నూకలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున రా రైస్‌కు బదులుగా బాయిల్డ్ రైస్‌ను మాత్రమే తీసుకోవాలని సూచించారు. మిల్లింగ్ చార్జీలను క్వింటాలుకు రూ. 100కు పెంచాలని, ఎఫ్‌సీఐ బియ్యం పాస్ చేసే సమయంలో టిప్ డ్యామేజ్ వంటి మిల్లర్ల పరిధిలో లేని నష్టాలను డ్యామేజ్‌గా పరిగణించకూడదని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం చూపాలని మిల్లర్లు కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లులను మూసివేసి నిరవధిక సమ్మె చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు నాగులగామ వెంకన్న గుప్తా, ప్రధాన కార్యదర్శి సంతోష్ గుప్తా, మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఎర్వల కృష్ణారెడ్డి, ఎల్లారెడ్డి, రాజేశ్వర్ గుప్తాతో పాటు బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.





# క్షేత్ర స్థాయి సందర్శన నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు

### నిర్మల్ కొయ్య బొమ్మల పరిశీలన
### అంకపూర్ వ్యవసాయం పంటలలో విద్యార్థులు

నిజామాబాద్, బతుకమ్మ :విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి అవగాహన, ప్రత్యక్ష అనుభవం కల్పించేందుకు నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయం ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి లో విద్యా పర్యటన నిర్వహించారు. శుక్రవారం సుమారు 400 మంది విద్యార్థులు విద్యా పర్యటనలో భాగంగా విద్యార్థులు నిర్మల్ కొయ్యబొమ్మలు, పోచంపాడు ప్రాజెక్టు, అంకాపూర్ ప్రాంతాలను సందర్శించారు. నిర్మల్ కొయ్యబొమ్మల తయారీ విధానం, వాటి ప్రత్యేకత, కళాకారుల నైపుణ్యం గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. అనంతరం పోచంపాడు ప్రాజెక్టు (శ్రీరాంసాగర్ ప్రాజెక్టు) ను సందర్శించి, ప్రాజెక్టు నిర్మాణం, సాగునీటి ప్రాధాన్యత, నీటి వనరుల వినియోగం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం అంకాపూర్ గ్రామాన్ని సందర్శించిన విద్యార్థులు అక్కడి వ్యవసాయ విధానాలు, గ్రామీణ జీవన విధానం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. తరగతి గదిలో నేర్చుకున్న పాఠ్యాంశాలను ప్రత్యక్ష అనుభవంతో అనుసంధానం చేసుకునే అవకాశం ఈ పర్యటన ద్వారా విద్యార్థులకు లభించిందని, ఇటువంటి విద్యా పర్యటనలు విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, ప్రశ్నించే తత్వం, సామాజిక అవగాహనతో పాటు ప్రకృతి, వ్యవసాయం, కళలు, నీటి వనరులపై ఆసక్తిని పెంపొందిస్తాయని ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. విద్యార్థుల సమగ్ర వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని



ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ రమేష్ కి, ఉపాధ్యాయ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు అభిలాష్, రవిచంద్ర, మమతా గుప్తా, జ్యోతి రాణి, కవిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.






# ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి..

### రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు...

బాన్సువాడ బతుకమ్మ : ప్రతి వ్యక్తి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో అమూల్యమైనదని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ,బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని నేర్పుతూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని పాత బాన్సువాడ హరిజనవాడ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉపాధ్యాయుల అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాసుల బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాన్సువాడ పట్టణానికి చెందిన గురు మణిదీప్, కె. పవన్ కుమార్‌ల ఆర్థిక సహకారంతో అందజేసిన స్టీల్ వాటర్ బాటిళ్లు, ఇతర బహుమతులను విద్యార్థులకు కాసుల బాలరాజు అందజేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలను ఆయన అభినందించారు. నిరుపేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమని అన్నారు. అనంతరం కాసుల బాలరాజు మాట్లాడుతూ సమాజ అభ్యున్నతిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తించి గౌరవించాలని అన్నారు. విద్యా రంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వం తనవంతు కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం, ఉపాధ్యాయులు, దాతలు సమన్వయంతో పనిచేస్తే విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలను దాతల ద్వారా సమకూర్చడంలో ప్రధానోపాధ్యాయురాలు పి. కల్పన చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషి ఆదర్శనీయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్లు గురు వినయ్ కుమార్, నార్ల రవీందర్, స్థానిక కౌన్సిలర్ దొంకంటి శ్యామల వెంకటి, ప్రధానోపాధ్యాయురాలు పి. కల్పన, ఉపాధ్యాయులు మల్యాల విజయ్ కుమార్, నరహరి, సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అలీ సాగర్ అభివృద్ధికి చర్యలు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలో గల ప్రముఖ పర్యాటక ప్రదేశమైన అలీ సాగర్ అభివృద్ధి కి చర్యలు తీసుకొనున్నట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భుజంగరావు తెలిపారు .క్షేత్ర పర్యటనలో భాగంగా అలీ సాగర్ ను ఆకస్మికంగా సందర్శించి పార్కు, ఉద్యానవనం బోటింగ్ పాయింట్ , హరిత హోటల్ ను సందర్శించారు. హరిత హోటల్ లో పర్యాటకుల వివరాలను అడిగి తెలుసుకు న్నారు. అలాగే బోటింగ్ సిబ్బందికి పర్యాటకుల బోటింగ్ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి వారికి వివరించారు. రాబోవు రోజుల్లో అలీ సాగర్ ను అభివృద్ధి పరచడానికి కాంపౌండ్ వాల్, తీగల వంతెన, రాత్రి విడిది కోసం ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి పవన్ కుమార్ లు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ



నిజామాబాద్ సిటీ , బతుకమ్మ : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో శుక్రవారం అదనపు కలెక్టర్ భుజంగరావు మట్టి గణపతులు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా కొనసాగుతున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుండడం ప్రశంసనీయమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలోనూ ప్రభుత్వపరంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, ప్రశాంత్, కలెక్టరేట్ డీ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



వెబ్ డెస్క్, బతుకమ్మ : ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి సయానిని, జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు వేర్వేరుగా కలిశారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాలను పురస్కరించుకుని అసెంబ్లీ వద్ద పోలీసులు తమపై జరిపిన దాడి తీరును మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి వారికి వివరించారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తిస్తూ అవమానించారని, అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని, శాసనసభ్యులుగా తమ హక్కులకు విఘాతం కలిగించేలా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిందని ఈ సందర్భంగా వారు మానవ హక్కుల కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేశారు.

## విద్యార్థులచే మట్టిగణపతుల తయారు



బాల్కొండ, బతుకమ్మ : బాల్కొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో డిగ్రీ పిల్లలతో శుక్రవారం మట్టి గణపతి లను తయారు చేయించారు. ఇందులో పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని అందమైన మట్టి గణపతి ప్రతిమలను తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళా ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాలస్వామి, డిగ్రీ అధ్యాపకులు అధ్యాపకురాలు పాల్గొన్నారు.

## వాషింగ్ మిషిన్లు అందజేత..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : విశ్వకర్మ యోజన పథకం ద్వారా రెండు సంవత్సరాల కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రుద్రూర్ మండల కేంద్రంలోని పోస్టాఫీస్ వద్ద భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండూరు ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం వాషింగ్ మిషిన్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ గౌడ్ మాట్లా డుతూ .. విశ్వకర్మ యోజన పథకం కింద 16 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని, శిక్షణ పూర్తి చేసుకున్న వాళ్లకి వాషింగ్ మిషిన్లు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తువులు అందజేత...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామంలో గల ఎంపియుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం గ్రామ సర్పంచ్ కుర్లెపు గంగాధర్ చేతుల మీదుగా ఏకరూప దుస్తువులు, షుస్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిసి పుల్ సింగ్, గ్రామ పెద్దలు బడె రాములు, రామసాని సాయిలు, బట్టు వీరయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## తడపాకల్ సర్పంచ్ చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దూస్తుల పంపిణీ



బతుకమ్మ,ఏర్గట్ల;మండలం తడపాకల్ గ్రామంలో శుక్రవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలొ సర్పంచ్ జింక స్వప్న అనిల్ కుమార్ మరియు ఉపసర్పంచ్ లోలపు రాజు చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దూస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ జింక స్వప్న మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన షూస్ మరియు యూనిఫామ్స్ అందిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కొరకు ఎంతగానో ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అబ్దుల్ జావిద్, ఉపాధ్యాయులు సుధాకర్, గైనీ గంగాధర్,రాములు, రవి,స్వప్న,నవీన్,చక్రపాణి, దేవానంద్ గౌడ్,భూపతి, విజయ,కృష్ణ ప్రసాద్, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీడ్ గణేశుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.

### బాన్సువాడ ఆర్డీఓ రవీందర్ రెడ్డి పిలుపు.

బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ పట్టణంలో ప్రకృతి సంరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఈసారి ప్రతి ఒక్కరూ సీడ్ గణేశుడిని పూజించాలని బాన్సువాడ ఆర్డీఓ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో రూపొందించిన సీడ్ గణేశుడి ప్రతిమలను శుక్రవారం బాన్సువాడ ఆర్డీఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. సీడ్ గణేశుడిని పూజించిన అనంతరం ఇంట్లోనే నిమజ్జనం చేస్తే, అందులోని విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా ఎదుగుతాయని, తద్వారా వినాయకుడి ఆశీస్సులతో పాటు పచ్చదనం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.

### ఆరోగ్యంతో పాటు ఆశీస్సులు అందాలి...

ఈ సందర్భంగా బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను ఒక యజ్ఞంలా భావించి ప్రజలను మొక్కలు నాటేలా ప్రోత్సహిస్తున్న మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్‌ను అభినందించారు. ఇప్పటికే కోట్లాది మొక్కలు నాటేలా లక్షలాది మందిని ప్రోత్సహించడం అభినందనీయమని, ఈ కార్యక్రమానికి తమవంతు సహకారం



అందిస్తామని తెలిపారు.వినాయక చవితి సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంటుందని, అయితే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. పండుగ ప్రతి ఒక్కరికీ ఆనందంతో పాటు ఆరోగ్యాన్ని అందించాలంటే పర్యావరణహితమైన మట్టి, సీడ్ గణేశ విగ్రహాలను ప్రోత్సహించాలని సూచించారు.బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ సీడ్ గణేశుడిని ఆరాధించడం ద్వారా పుణ్యంతో పాటు ప్రకృతిని కాపాడే బాధ్యతను కూడా నిర్వర్తించినట్లవుతుందని అన్నారు. పూజ అనంతరం ఇంట్లోనే నిమజ్జనం చేస్తే విగ్రహంలోని విత్తనం మొక్కగా మారి భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు.



### మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత...

బాన్సువాడ పట్టణ సీఐ తుల శ్రీధర్ మాట్లాడుతూ కాలుష్యం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కలు నాటడం కేవలం ఎంపిక కాదని, అది ప్రతి ఒక్కరి అవసరమని అన్నారు. హరితహారం స్ఫూర్తితో ప్రారంభమైన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా మూడు మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తూ మరో ముగ్గురిని నామినేట్ చేసే విధానం ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంచుతోందన్నారు.పండుగను కేవలం వేడుకగా కాకుండా పర్యావరణ పరిరక్షణ ఉద్యమంగా మార్చేందుకు సీడ్ గణేశుడిని పౌరులు, హౌసింగ్ సొసైటీలు, ఆలయ కమిటీలు ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, బాడీ శ్రీనివాస్, ఎర్రవట్టి సాయిబాబా, బోడ రాంచందర్, మొగులన్న, ఇషాక్, మన్నె అనిల్, ఖలీల్, ఫెరోజ్, రవి, దేవుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టులు, ఐడి కార్డుల పంపిణీ..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గ్రామ పెద్దలు కి!!శే!!లు ఇందూరు జగన్ మోహన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు టై, బెల్టులు, ఐడి కార్డులను పంపిణీ చేశారు. జగన్ మోహన్ కుమారులు శ్రీధర్, శ్రీకాంత్ సహకారంతో విద్యార్థులకు పంపిణీ చేయడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందురి జగన్, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.



## ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలి..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని అంబం గ్రామ సర్పంచ్ కుర్లెపు గంగాధర్ విద్యార్థులకు సూచించారు. రుద్రూర్ మండలం అంబం(ఆర్) గ్రామ శివారులోని ఆదర్శ పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ కుర్లేపు గంగాధర్ శుక్రవారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాఘవేంద్ర, గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



### బాన్సువాడ మండల
## సర్వసభ్య సమావేశం...

### గ్రామీణ సమస్యలపై విస్తృత చర్చ...
### పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్న అధికారులు...



బాన్సువాడ బతుకమ్మ : కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.సమావేశంలో మండలంలోని గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను సర్పంచులు, ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తాగునీటి సమస్య, పారిశుద్ధ్యం, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ, వీధి దీపాలు, విద్యుత్ సమస్యలు, పంచాయతీలకు నిధుల కొరత వంటి అంశాలపై చర్చించారు.కొన్ని గ్రామాల్లో నిధుల కొరత కారణంగా పలు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని సర్పంచులు తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.సర్పంచులు ప్రస్తావించిన సమస్యలపై అధికారులు స్పందిస్తూ శాఖల వారీగా సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీడీఓ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

### సర్కిల్ విద్యుత్ సరఫరా పరిస్థితిపై సీఎండీ వరుణ్ రెడ్డి సమీక్ష

ఇందూర్, బతుకమ్మ :వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరాకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి అని టీజీ ఎన్పి డీ సీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి సూచించారు.వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు తీసుకుంటున్న చర్యలను టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డిశుక్రవారం సమీక్షించారు. 132/33 కేవీ పోచంపాడ్ సబ్‌స్టేషన్‌లో నిజామాబాద్ సర్కిల్ విద్యుత్ సరఫరా పరిస్థితిని సీఎండీ క్షేత్రస్థాయిలో సమీక్షించారు. సబ్‌స్టేషన్‌లోని లోడ్ పరిస్థితి, ఫీడర్ల పనితీరు, విద్యుత్ సరఫరా స్థితిగతులు, అంతరాయాల నివారణకు చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని, ఫీడర్లు, సబ్‌స్టేషన్లపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సీఎండీ సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తినప్పుడు క్షేత్రస్థాయిలో వేగంగా స్పందించి సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు.విద్యుత్ పరికరాల నిర్వహణ, భద్రతా ప్రమాణాల అమలు, లోడ్ నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆపరేషన్స్, ట్రాన్స్‌కో విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమీక్షలో ఎస్ఈ/ఆపరేషన్స్/ నిజామాబాద్ రాజేశ్వర్ రావు , డి ఈ/ఆపరేషన్స్/ఆర్మూర్ఏడీఈ/ఆపరేషన్స్/పెర్కిట్,



ట్రాన్స్‌కో డీఈ/ఓడఎం, ఏడీఈ/లైన్స్‌లి పెర్కిట్ సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని సెక్షన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# హమారా ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి.

### కల్పిత నాయకుడు పుస్తకాన్ని నిషేధించాలి

### అంబేద్కర్ ,ఉపాధ్యాయ, విద్యార్థి, ప్రజా సంఘాల డిమాండ్

కామారెడ్డి, బతుకమ్మ :భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్. అంబేద్కర్ ను అవమానించేలా పుస్తకం రాసిన హమారా ప్రసాద్ పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలనీ ప్రజా సంఘాల నాయ కులు డిమాండ్ చేసారు. కామారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో విలేకరుల సమావేశంలో అంబేద్కర్ ఉపాధ్యాయ విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హమారా ప్రసాద్ పైన దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కించపరిచే విధంగా అనే పుస్తకాన్ని రాసి దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల మనోభావాలను దెబ్బ చేసే విధంగా ఉందన్నారు. ఈ పుస్తకం ద్వారా దేశంలో రాష్ట్రంలో సృష్టించాలని కుట్రలో భాగంగానే మనువాదులు కుట్ర పన్నారన్నారు. అతని వెనుక ఉన్న ఎవరిని కూడా వదిలిపెట్టేది లేదని వారి పైన దేశద్రోహి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులతో గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలు మినిస్టర్లు ప్రజాప్రతినిధులు ఈరోజు చూస్తూ ఉండడం హమారా ప్రసాద్ పైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రతి ఒక్కరు కూడా స్పందించి హమారా ప్రసాద్ పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి రాష్ట్ర బహిష్కరణ అయ్యేవరకు ఉద్యమించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలన్నారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకుల బాబు జిల్లా అధ్యక్షులు కొత్తల్ల గంగారం, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగరి వెంకట్, డి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు అశోక్, హరికృష్ణ,ఐసా జిల్లా కన్వీనర్ జీవియం విఠల్ , బాంసిప్ రాష్ట్ర అధ్యక్షుడు దుబాసి నరేందర్, మూఢనమ్మకాల నిర్మూలాన సంఘం జిల్లా అధ్యక్షులు గ్యార బాబు, ఎస్సీ ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు సంగయ్య, సాయి గౌతమ్, సురేష్ ,భూపతి,కొండ సంజువ్,పెద్దోలు సాయిలు,బట్టు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్‌లో పోలీసు బందోబస్తు మధ్య డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఎంపిక.

### అర్హుల జాబితాపై పేదల అభ్యంతరం... రాజకీయ జోక్యం జరిగిందంటూ ఆరోపణలు...

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ శుక్రవారం తీవ్ర ఉత్కంఠ మధ్య పోలీసు బందోబస్తులో నిర్వహించారు. బీర్కూర్ రైతు వేదికలో బాన్సువాడ ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ సవాయి సింగ్ ఆధ్వర్యంలో అర్హుల ఎంపిక చేపట్టారు.మొత్తం 36 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మూడు ఇళ్లను అగ్ని ప్రమాద బాధితులకు కేటాయించగా, మిగిలిన 33 ఇళ్ల కోసం 500 మందికి పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం 47 మందిని అర్హులుగా గుర్తించి, వారిలో 33 మంది లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేశారు.

**అర్హుల జాబితాపై పేదల ఆగ్రహం...**

అయితే అర్హుల జాబితాపై పలువురు పేదలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 47 మంది అర్హుల జాబితాలోనే అనర్హులు ఉన్నారని, ఆర్థికంగా స్తోమత ఉన్నవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. లక్షల రూపాయల ఆస్తులు ఉన్నవారికి ఇళ్లు కేటాయించారంటూ ఆరోపిస్తూ పలువురు బాధితులు ఆందోళనకు దిగారు.ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ సర్పంచ్ ధర్మతేజ ఆధ్వర్యంలో వందలాది మంది పేదలు రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం జరిగిందని వారు ఆరోపించారు.

**భారీ పోలీసు బందోబస్తు...**

ఆందోళన నేపథ్యంలో బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో నలుగురు సీఐలు, సుమారు ఎనిమిది మంది ఎస్ఐలు, వంద మందికి పైగా పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి బీర్కూర్ ప్రధాన రహదారి వరకు పోలీసులు మోహరించి,



రైతు వేదిక వైపు ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. సుమారు రెండు గంటలపాటు భారీగా పోలీసులు మోహరించడంతో గ్రామస్తుల్లో ఉత్కంఠ నెలకొంది.


**నిజమైన నిరుపేదలకు న్యాయం చేయాలి..**

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యం జరిగిందని, అతి నిరుపేదలను గుర్తించడంలో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని సర్పంచ్ ధర్మతేజతో పాటు బాధితులు ఆరోపించారు. నిజమైన అర్హులను గుర్తించి, అనర్హుల ఎంపికపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# అంగన్వాడీ కేంద్రంలో బియ్యం పక్కదారి...

### – అధికారుల పర్యవేక్షణ లోపం...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు, గర్భిణీ బాలింతలకు ప్రభుత్వం అందించే పోషకాహార బియ్యం అధికారుల పర్యవేక్షణ లోపం వలన పక్కదారి పడుతొందని తరచూ ఆరోపణలు వెలువెత్తుతు న్నాయి. మండలంలోని రుద్రూర్ గ్రామంలో గల ఓ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు అందాల్సిన పోషకాహార బియ్యం రెండు, మూడు నెలలకు ఒకసారి పక్కదారి పడుతోందని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా మండలంలోని చుట్టు ప్రక్క గ్రామాలల్లో గుడ్లు, పాలు కూడా పక్కదారి పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించాలని పలువురు కోరుతున్నారు




# పాదయాత్ర భక్తులకు పత్లాపూర్ బిఆర్ఎస్ నాయకుల సేవలు

మద్నూర్ బతుకమ్మ : 11 సెప్టెంబర్ శ్రావణమాసం సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ జగద్గురు స్వామి నరేంద్రచార్య జీ పాదయాత్ర భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. బిచ్కుంద నుంచి జుక్కల్ మండలంలోని దోసపల్లి శ్రీ నరేంద్ర స్వామి పీఠం వరకు భక్తులు పాదయాత్రగా తరలివెళు న్నారు.ఈ పాదయాత్రలో పాల్గొనే భక్తులకు పత్లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వరుసగా రెండేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు. పాదయాత్ర మార్గంలో భక్తులకు చాయ్, బిస్కెట్లు, తాగునీరు అందిస్తూ తమవంతు సేవ చేస్తున్నారు.భక్తి మార్గంలో పాదయాత్ర చేస్తున్న భక్తులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని నాయకులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అరుణ్, సొసైటీ వైస్ చైర్మన్ యాదరావ్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ శివకాంత్ అప్ప, రాజు, నారం సుదర్శన్, ఎడిగి బాలరాజ్, బంటు విఠల్, కప్ప వెంకట్ తదితరులు పాల్గొన్నారు



## ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వరద బట్టు వేణు రాజ్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ నగరానికి చెందిన వరదబట్టు వేణు రాజ్ ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకమ య్యారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న వేణు రాజ్ ను రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా వేణురాజ్ మాట్లాడు తూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించిన జాతీయ, రాష్ట్ర కమిటీ నాయకులకు, నా నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వేణురాజ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లభిస్తుందనడానికి తానే ఉదాహరణ అని, గిరిరాజ్ కళాశాలలో ఎన్.ఎస్.యు.ఐ నాయకుడిగా మొదలైన ప్రస్థానం జిల్లా అధ్యక్షుడిగా అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నుండి నేడు రాష్ట్ర ఉపాధ్య క్షుడి స్థాయి వరకు వచ్చానంటే అది కేవలం క్రమశిక్షణ, నిబద్ధత , అంకితభావం కలిగిన కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ గుర్తించడం వల్లే సాధ్యమైందని అన్నారు. ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమింపబడిన వేణురాజ్ ను పలువురు అభినందించడంతోపాటు ఆయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మట్టి గణపతులను పూజిద్దాం

### ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణచారి



ఏర్గట్ల, బతుకమ్మ : ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో వినాయక చవితిని పురస్క రించుకొని విద్యార్థులచే మట్టి గణపతులను చేయించారు. మట్టి గణప తుల ప్రాశస్త్యం గూర్చి, వినాయకుని పండుగ గొప్పతనం గూర్చి విద్యార్థు లకు ఉపాధ్యాయులు తెలియజేశారు. విద్యార్థులు ఎంతో చక్కగా వివిధ రకాల ఆకృతులతో గణపతులను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ ప్రకృతికి నిదర్శనం మట్టి గణపతుల వాడకమని,పర్యావరణాన్ని కాపాడుకోవా లంటే మట్టి గణపతుల ఆరాధన చేయాలని దీనివల్ల ప్రకృతి కాలుష్యానికి లోను కాకుండా ఉంటుందని తెలియజేశారు. తెలుగు పండితులు గంగా ధర్, ప్రవీణ్ శర్మ వినాయకుని గొప్పతనం గూర్చి పండగ విశిష్టత గురిం చి విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మునురుద్దిన్,ప్రసాద్, విజయ్,రాజనర్సయ్య, రాజేందర్, సబి త,ట్వింకిల్ గంగా,మోహన్,శ్యామల, కృష్ణవేణి,రిషికా, పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన వీరులకు అటవీ శాఖ ఘన నివాళి



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో 'జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అటవీ అధికారులకు శ్రద్ధాంజలి ఘటించారు. శుక్రవారం అటవీ శాఖ కార్యాలయంలో డీఎఫ్ వో ప్రశాంత్ బాజిరావ్ పాటిల్ ఆధ్వర్యంలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ముందుగా నగరంలో బైక్ ర్యాలీ జరిగింది. అనంతరం అమరవీరుల స్మారక స్థూపం వద్ద జిల్లా అటవీ అధికారి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి, రెండు నిమిషాల మౌనం పాటించి అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డీఎఫ్ వో మాట్లాడుతూ 1730 సెప్టెంబర్ 11న రాజస్థాన్‌లోని ఖేజర్లీ గ్రామంలో పవిత్రమైన చెట్లను నరకకుండా కాపాడేందుకు అమృతదేవి బిష్ణోయ్ నాయకత్వంలో 363 మంది బిష్ణోయ్ తెగ ప్రజలు తమ ప్రాణాలను బలిదానం చేశారు. వారి అమరత్వానికి గుర్తుగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11ను 'జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం'గా జరుపు కుంటున్నట్లు తెలిపారు. అటవీ సంపద దోపిడీని అడ్డుకోవడం, కలప స్మగ్లర్లు, వేటగాళ్లను నిరోధించడం మరియు దావానలాల నుండి అడవ లను కాపాడటంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శ్రమిస్తున్న ఫ్రంట్‌లైన్ సిబ్బంది సేవలు అజరామరమైనవని ప్రశంసించారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అటవీ అమరవీరుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం,అటవీ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని, వారి సంక్షేమానికి పూర్తి ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారులు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.